పట్టుదలతో చదివితే ఉజ్వల భవిష్యత్తు

నూతనంగా పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులను సత్కరిస్తున్న డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి

తెలంగాణ చౌక్, అక్టోబర్ 5: ఉద్యోగార్థులు పట్టుదలతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి సూచించారు. జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ తీసుకొని కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన అభ్యర్థులను గురువారం శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన బీసీ స్టడీ సర్కిల్ శిక్షణా కేంద్రం విద్యార్థులు ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ ఫలితాల్లో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. అభ్యర్థులు లక్ష్యం ఏర్పరుచుకొని వాటి సాధన దిశగా అడుగులు వేస్తే తప్పకుండా విజయం సాధిస్తారని తెలిపారు. ఇక్కడ జిల్లా బీసీ సంక్షేమాధికారి రాఘవేందర్, సిబ్బంది హరీశ్, సురేశ్, దివ్య, కిరణ్మయి, మురళి, ప్రసాద్, అనిత ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కు అందజేత

అంకిరెడ్డిపల్లెలో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న మాజీ ఏఎంసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 5 : తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లెలో గురువారం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన సింగిరెడ్డి సుగుణకు కల్యాణలక్ష్మి చెక్కును ప్రజాప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చంతుల కమల, గోపాలరెడ్డి, రంగయ్య, లక్ష్మారెడ్డి, రాజు, భీమచంద్రం, ముత్యంరెడ్డి, సురేశ్, సంజీవ రెడ్డి, బాల్ రెడ్డి, రవి, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బోయినపల్లి: కోరెం సింగిల్ విండో డైరెక్టర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మనోహర్‌రెడ్డి

బోయినపల్లి, అక్టోబర్ 5: కోరెం సింగిల్ విండో డైరెక్టర్ రమణారెడ్డి కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. కోరెంకు చెందిన రమణారెడ్డి తండ్రి మనోహర్‌రెడ్డి నాలుగు రోజుల క్రితం మరణించగా, పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట కోరెం సింగిల్ విండో చైర్మన్ తీపిరెడ్డి కిశన్‌రెడ్డి, డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు జంపుక ఆనంద్, డబ్బు సృజన్ రెడ్డి, శ్రీనివాస్, రెడ్డి సంఘం నాయకులు డబ్బు వెంకట్‌రెడ్డి, గడ్డం తిరుపతి రెడ్డిలున్నారు.

వేములవాడ రూరల్, అక్టోబర్ 5 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లి శివారులోని గురవయ్యనగర్‌కు చెందిన నీలం బూదమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట నీలం శంకరయ్య, తిరుపతి, రామదాసు. శ్రీనివాస్, లింగారెడ్డి, మల్లారెడ్డి, శ్రీధర్, దేవయ్య, రమేశ్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 5: బొప్పాపూర్‌కు చెందిన అరికల భూమయ్య, పోచంపల్లి గంగవ్వకు రూ.23,500 మంజూరు కాగా సదరు చెక్కును బీఆర్ఎస్ నాయకులు గురువారం పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు బొమ్మ నవేణి సత్యం, ఇల్లెందుల శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మల కిషన్, నీరటి రాజు తదితరులు ఉన్నారు.

కష్టపడ్డారు.. కొలువుకొట్టారు

ఆకుల నవీన్ | సూర్య ప్రకాశ్ | తోకల శశిధర్ | నేవూరి వినయ్ | లావుడ్య గణేశ్ | జుట్టు రవితేజ | గుమ్మడి శివకుమార్

రుద్రంగి, అక్టోబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల ఫలితాల్లో జిల్లా యువత కష్టపడి కొలువుకొట్టారు. రుద్రంగి మండలానికి చెందిన ఐదుగురు యువకులు ఎంపికయ్యారు. రుద్రంగి గ్రామానికి కేంద్రానికి చెందిన ఆకుల నవీన్, బాసాని సూర్యప్రకాశ్ ఏఆర్ కానిస్టేబుల్‌గా, తోకల శశిధర్ ఫైర్ కానిస్టేబుల్‌గా, నేవూరి వినయ్ టీఎస్ఎస్‌పీ కానిస్టేబుల్‌గా, అడ్డ బోర్‌తండా గ్రామానికి చెందిన లావుడ్య గణేశ్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారని తెలిపారు. యువకులను ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, నాయకులు అభినందించారు.

బోయినపల్లి, అక్టోబర్ 5 : బోయినపల్లి మండలం కోరెం గ్రామానికి చెందిన జుట్టు రవితేజ ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్‌శాఖ ఉద్యోగుల ఫలితాల్లో పోలీస్‌శాఖ ఐటీఐ, కమ్యూనికేషన్ వింగ్‌లో ఉద్యోగం సాధించాడు. రవితేజ ఎంటెక్ పూర్తిచేశాడు. ప్రభుత్వం పోలీస్‌శాఖ ఉద్యోగాలతో పాటు ఐటీఐ కమ్యూనికేషన్ శాఖల్లో ఉద్యోగ నియామకం కోసం పరీక్షలు నిర్వహించగా, కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయిలో టాపర్‌గా నిలిచి రాష్ట్రస్థాయిలో 10వ ర్యాంకు సాధించాడు. ఈ మేరకు ఆయనను కరీంనగర్ కమిషనరేట్‌లో ఐటీ, కమ్యూనికేషన్ వింగ్ (కానిస్టేబుల్)గా ఉద్యోగిగా ఎంపికయ్యారు. దీంతో గ్రామంలో ఆయనను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించి సన్మానించారు. అలాగే దుండ్రపల్లిలో ఓ యువకుడు ఎఆర్ కానిస్టేబుల్‌గా, తడగొండలో మరో ఇద్దరు యువకులు ఎఆర్, ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా ఎన్నికయ్యారు.

వేములవాడ, అక్టోబర్ 5 : వేములవాడ పట్టణానికి చెందిన గుమ్మడి శివకుమార్ కానిస్టేబుల్ ఫలితాల్లో సత్తా చాటాడు. పట్టణానికి చెంది శివకుమార్ సివిల్ కానిస్టేబుల్ ఫలితాల్లో జిల్లాలో టాపర్‌గా నిలిచాడు. శివకుమార్ తండ్రి గుమ్మడి సత్యనారాయణ రాజన్న ఆలయ ఉద్యోగిగా ఉండగా శివకుమార్ జిల్లా టాపర్‌గా నిలువగా పలువురు అభినందించారు.

పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

- తంగళ్లపల్లి ఎంపీపీ మానస, జడ్పీటీసీ మంజుల, ఏఎంసీ చైర్‌పర్సన్ సరస్వతి
- లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రాసీడింగ్స్ పంపిణీ
- క్రీడా ప్రాంగణాలకు స్పోర్ట్స్‌కిట్స్ అందజేత

సిరిసిల్ల రూరల్: గృహలక్ష్మి ప్రాసీడింగ్, స్పోర్ట్స్‌కిట్స్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ మానస, జడ్పీటీసీ మంజుల, ప్రజాప్రతినిధులు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 5 : పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస, జడ్పీటీసీ పుర్మాణి మంజుల, ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రాసీడింగ్స్, తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హులందరికీ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందజేస్తున్నదని తెలిపారు. అలాగే, గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసుకున్నామని, వాటికి ప్రభుత్వం స్పోర్ట్స్‌కిట్స్ అందిస్తున్నదన్నారు. గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లచ్చాలు, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వల్లకొండ వేణుగోపాలరావు, ఎంపీటీసీలు కోడి అంతయ్య, బైరినేని రాము, ములిగె దుర్గాప్రసాద్, కర్కబోయిన కుంటయ్య, సిలువేరి నర్సయ్య, బుస్స లింగం, సర్పంచులు బైరి శ్రీవా ణి, అవినాశ్‌రెడ్డి, బెత్త పోచయ్య, కస్తూరి తిరుపతి రెడ్డి, ఆత్మకూరి రంగయ్య యాదవ్, నందగిరి నర్సయ్య, కొయ్యడ ఏల్లవ్వ,జక్కుల రవీందర్, గొడిశెల ఎల్లయ్య, బాలయ్య, నవీన్‌రావు ఉన్నారు.

సారంపల్లిలో ప్రగతి ప్రాంగణం పనులు ప్రారంభం

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 5: తంగళ్లపల్లి మండలం సారంపల్లిలో గురువారం కేసీఆర్ గ్రామీణ ప్రగతి ప్రాంగణం పనులను సర్పంచ్ కొయ్యడ రమేశ్ ప్రారంభించారు. రూ.20 లక్షలతో చేపట్టిన పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుగ్గిల్ల లావణ్య, ఆంజనేయులు గౌడ్, ఉపసర్పంచ్ పరశురాములు, గౌడ సంఘం అధ్యక్షుడు కోల బాలమల్లు, గాదం సురేశ్, అమర్, ప్రభాకర్, ఐలేశ్, ఆంజనేయులు, కోల బలరాం, గుండి మహేశ్, సుంకటి రమేశ్ ఉన్నారు.

దవాఖానను పరిశీలించిన అదనపు కలెక్టర్

ఇల్లంతకుంట : పల్లె దవాఖానను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్

ఇల్లంతకుంట, అక్టోబర్, 5 : మండల కేంద్రంలో ప్రారంభోత్సవానికి సిద్ధమైన పల్లె దవాఖాన, 50 పడకల దవాఖానలో ఏర్పాట్లను గురువారం అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ పరిశీలించారు. శుక్రవారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనం, మహిళా సంఘాల వీవో భవనం, పల్లె దవాఖాన, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆవరణలో 50 పడకల దవాఖాన భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు వస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమా న్ని విజయంతం చేయాలని కోరారు. ఇక్కడ జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు, ఆర్డీవో ఆనంద్, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, తహసీల్దార్ జావిద్ అక్బర్, ఎంపీడీవో మీర్జా, మండల వైద్యాధికారులు డాక్టర్ శరణ్య, డాక్టర్ కట్ట రమేశ్, సర్పంచ్ కూనబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యతోపాటు తదితరులు ఉన్నారు.

సబ్బండ వర్ణాల సంక్షేమానికి కృషి

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 5: సబ్బండ వర్ణాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రజక సంఘం ఆవరణలో బోరుబావిని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇక్కడ ఎంపీపీ పిల్లి రేణుక, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, రజక సంఘం మండలాధ్యక్షుడు కంచర్ల నర్సయ్య తదితరులు ఉన్నారు.

లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గం

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 5: తంగళ్లపల్లి మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా బొల్లి రామ్మోహన్, అధ్యక్షుడిగా జంగపల్లి శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బోనాల మధు, ఉపాధ్యక్షుడిగా రాస వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జడల ఆనంద్, జాయింట్ సెక్రటరీగా గౌరారపు వంశీ, కోశాధికారి రాగిపెల్లి బాబు, కార్యవర్గ సభ్యులు, సలహాదారులను ఎన్నుకున్నారు.

నారాయణపూర్‌లో ఎలుగుబంటి కలకలం...

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 5: నారాయణపూర్–రాగట్లపల్లి శివారులోని పొలాల వద్ద ఎలుగుబంటి తిరుగుతున్నట్లు సోషల్‌మీడియాలో గురువారం వైరల్ అయ్యింది. దీంతో భయభ్రాంతులకు గురైన రైతులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఎఫ్ఎస్‌వో సకారాం నాయక్ ఎలుగుబంటి తిరుగుతున్నట్లు వైరల్ అయిన ప్రాంతాలను పరిశీలించి రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం రైతులంతా కలిసి ఎలుగుబంటిని తరిమేందుకు నిర్ణయం తీసుకుని ఎఫ్ఎస్‌వో సకారాం నాయక్‌తో మాట్లాడారు.

మెలకువలు పాటించాలి

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 5: రైతులు ఆధునిక పద్ధతిలో మెలకువలతో సేద్యం చేస్తే అధిక లాభాలను ఆర్జించవచ్చునని కరీంనగర్ డాట్ సెంటర్ కోఆర్డినేటర్, శాస్త్రవేత్త డాక్టర్ కే మదన్‌మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం బండలింగంపల్లిలో వ్యవసాయ సాంకేతిక సమాచారంపై అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి ప్రసారమవుతున్న యూట్యూబ్ చానెల్‌లో పంటలు పండించే విధానం, చేను కబుర్లు అనే రేడియో ప్రసారాలపై వివరించారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్. రాజేంద్రప్రసాద్ చీడపీడల యాజమాన్యంపై వివరించారు. ఇక్కడ ఏవో భూంరెడ్డి, ఏఈవో శ్రీశైలం తదితరులు ఉన్నారు.

నేడు బతుకమ్మ చీరెల పంపిణీ

వేములవాడ రూరల్, అక్టోబర్ 5 : వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లిలో నేడు బతుకమ్మ చీరెలను పంపిణీ చేయనున్నట్లు మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ రమేశ్ తెలిపారు. చెక్కపల్లిలో జరిగే బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమానికి ఎంపీపీ బండ మల్లేశం, జడ్పీటీసీ ఏశ వాణిలతోపాటు ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో దివ్యాంగులకు ఉపకరణాలను అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు హాజరుకావాలని కోరారు.

నేడు బోయినపల్లికి ఎమ్మెల్యే

బోయినపల్లి, అక్టోబర్ 5: బోయినపల్లి మండల కేంద్రానికి శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వస్తున్నట్లు సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెస్ కార్యాలయం ప్రారంభించడానికి నేడు బోయినపల్లికి ఎమ్మెల్యే రవిశంకర్ వస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు ఎంపీటీసీలు హాజరు కావాలని కోరారు.